

## సమ్మెకు మద్దతు

ఆర్టీసి కార్మికుల సమ్మెకు మద్దతుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. కార్మికుల నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



## వీరులకు నివాళి

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం గోషామహాల్ స్టేడియంలో పోలీసు వీరుల స్థూపం వద్ద హోం మంత్రి మహ్మద్ అలీ, డిజిపి మహేందర్‌రెడ్డి నివాళు లర్పించారు.

# ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తం



రేవంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా గృహనిర్బంధాలు, అడుగడుగునా తనిఖీలు అన్నింటిని ఛేధించుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రగతిభవన్ ను ముట్టడించారు. భారీ పోలీస్ బందోబస్తు, భవన్ సమీప కూడళ్ల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినా వేర్వేరుగా బ ందాలుగా, వ్యక్తులుగా ప్రగతిభవన్ వైపుకు కాంగ్రెస్ శ్రేణులు కదిలి వచ్చాయి. కాలినడకన, బైక్ లపైన,ఆటోలు, కార్లు ఇలా అన్ని రకాల రవాణా సౌకర్యాలను అనుకూలంగా మార్చుకుని ప్రగతిభవన్ వైపు పరుగులు పెట్టారు. ప్రగతిభవన్ పక్కన ఉన్న ఆస్పత్రి, ఎదురుగా ఉన్న రెస్టారెంట్‌తో సహా వాణిజ్య సముదాయాలకు వినియోగదారుల మాదిరిగా ఒక్కొక్కరిగా విడిగా వచ్చిన వారు ఉన్నపాటున గుంపులు, గుంపులుగా ప్రగతిభవన్ ముట్టడికి ప్రయత్నించారు. భవన్ చుట్టూ పోలీస్ పహారాను ఛేధించుకునేందుకు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సీఎం డౌన్ డౌన్, సీఎం నిరంకుశ వైఖరి నశించాలి. ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరపాలని నినాదాలు చేశారు.

ముట్టడిని కట్టడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో పలువురు సీనియర్ నాయకులను ముందస్తుగా గహ నిర్బంధం చేశారు. బయట ఉన్న సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్కను తీసుకొచ్చి హౌజ్ అరెస్ట్ చేయగా, ఎంజీబీఎస్ నుంచి ఇంటికి వెళ్తున్న వీహెచ్‌ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్, అధికార ప్రతినిధి ఇందిరాశోభన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బలమూరి వెంకట్, నాయకులు విక్రమ్ గౌడ్ అరెస్టయిన వారిలో ఉన్నారు. ఆటోలో వచ్చిన సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డిని సోమాజీగూడ సర్కిల్ వద్ద అరెస్ట్ చేశారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ తదితరులను హౌజ్ అరెస్ట్ చేశారు. గాంధీభవన్ వద్ద సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**రేవంత్ అరెస్టులో హైడ్రామా**

రేవంత్‌రెడ్డిని ఇంటి వద్దనే అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇంటి చుట్టు పహారా పెట్టిన పోలీసుల కండ్లుగప్పి బయటపడిన రేవంత్ ను వెంటనే పట్టుకునేందుకులు పోలీసులు పరుగులు పెట్టారు. అయితే పోలీసులను ఆయన అనుచరులు అడ్డుకోగా మరో అనుచరుడి బుల్లెట్‌పై రేవంత్ ప్రగతిభవన్ చేరుకున్నారు. ప్రగతిభవన్ గేట్ సమీపంలో ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకొని తరలించారు.

**ఆస్పత్రిలో రోగుల పరామర్శకులుగా వచ్చి....**

సీఎం క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న వివేకానంద ఆస్పత్రిలో రోగులను పరామర్శించే వారిగా వచ్చిన కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు మధ్యాహ్న సమయంలో గుంపుగా ఇన్‌గేట్ నుంచి బయటికి పరుగు పెట్టారు. పోలీసులు వారిని వెంటనే అరెస్ట్ చేశారు.

**ఖాకీలకు తెల్లచొక్కా పరేషాన్...**

ప్రగతిభవన్ ముట్టడిని విఫలం చేసేందుకు కంకణం కట్టుకున్న పంజగుట్ట, సోమాజీగూడ, ఖైరతాబాద్, బేగంపేట్, అమీర్‌పేట్ తదితర సర్కిళ్ల వద్ద ఏసీపీ స్థాయి అధికారులతో పోలీసు బందోబస్తు పెట్టారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి పంపించారు. సామాన్య ప్రజల్లో సైతం తెల్లచొక్కాలు వేసుకున్న వారిని కిందికి దింపి మరీప్రశ్నించాక గాని వదల్లేదు.

**నరకయాతన**

ఉదయం సమయంలో భద్రత కారణాలను చూపిస్తూ బేగంపేటలో మెట్రో స్టేషన్ మూసివేశారు. అదే సమయంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో బంజారాహిల్స్ నుంచి సీఎం క్యాంప్ కార్యాలయం మీదుగా బేగంపేట చివర వరకు ట్రాఫిక్ జామ్ అయింది. కార్యాలయాలకు వెళ్లే వారు, కాలేజీలు, స్కూళ్లకు వెళ్లే వారు గంటల కొద్దీ ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకున్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మౌనమెందుకు?**

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై టీఆర్ఎస్ చర్చలు జరపకుండా మొండిగా వ్యవహరిస్తుంటే, పరిస్థితులపై నివేదిక తెప్పించుకున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఎందుకు మౌనంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. టీఆర్ఎస్, బీజేపీల వైఖరిని ఎండగట్టకుండా ఎంఐఎం వంతపాడుతున్నదని విమర్శించారు. ఈ మూడు పార్టీలు ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మంగళవారం నాడు ఏఐబీఈఏ,బీఈఎఫ్ఐ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్టు సీఐటీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, ఎం.సాయిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకుల విలీన నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలనీ, ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో వ్యవసాయరంగం, పరిశ్రమలు, సేవారంగ అభివృద్ధికి బ్యాంకులు ఎంతో తోడ్పాటు అందించాయనీ, అలాంటి వాటిని నిర్వీర్యం చేయడం తగదని హెచ్చరించారు. బ్యాంకులకు కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన రుణాలను కేంద్రం జోక్యం చేసుకుని ఇప్పించాలని డిమాండ్ చేశారు.

## త్వరలోనే కెసిఆర్ జైలుకు..

### ఆర్‌టిసి కార్మికుల సమ్మెలో డికె అరుణ



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రూ.60వేల కోట్ల ఆస్తులున్న ఆర్టీసీ సంస్థను దోచుకుంటూ నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ జైలుకెళ్లే రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు డికె.అరుణ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డిపో ఎదుట కార్మికుల నిరవధిక దీక్షలో ఆమె మాట్లాడారు. అధికార అహంకారంతో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. మరోవైపు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన మంత్రులు పనికిమాలిన బొమ్మలుగా మారారని విమర్శించారు. 17 రోజులుగా కార్మికులు రోడ్డునపడినా చర్చలకు పిలవకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికుల బాధలు పట్టించుకోకుండా.. మంత్రులు బాధ్యత లేకుండా తిరుగుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ డిస్మిస్ అనేది ఆర్టీసీ కార్మికులను వర్తించదని.. ముఖ్యమంత్రికే వర్తిస్తుందని అన్నారు. కేసీఆర్‌ను ఆ పదవి నుంచి దించితేనే తెలంగాణకు రక్షణ ఉంటుందన్నారు. తాత్కాలిక విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు సమ్మెకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు డీఎస్‌చారి, వీరాంజనేయులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటేసిన మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహారాష్ట్రలో సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని 12 గ్రామాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కెరమెరి మండలంలోని మహారాష్ట్ర- తెలంగాణ సరిహద్దులో లెండిగుడా, బోలపాటర్, పరందొలి, కోట, శంకర్‌లొద్దితో పాటు మొత్తం 12 గ్రామాలు ఉన్నాయి. వీరికి రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండటంతో ఇక్కడ, అక్కడ ఓటు వేస్తున్నారు. పరందొలి, బోలపటార్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి ప్రజలు ఓట్లు వేసేందుకు బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద మహారాష్ట్ర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**మహరాజశ్రీ కైకలూరు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 94/2016.**

**బిట్వీన్:**
చిమట సావిత్రి
... వాది
మరియు
1) మద్రాపు సుబ్బమ్మ (డైడ్) మరియొకరు
... ప్రతివాదులు

**టు,**
**2వ ప్రతివాది :** దత్తు శ్యామల, భర్త: బోసు, హిందూ, 16-11-511/డి/265, జె.పి.హైట్స్, శాలివాహన నగర్, మూసారాంబాగ్, అంబరుపేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

దావా షెడ్యూలు ఆస్తికి రిజిష్టర్డు క్రయదస్తావేజు, వగైరాలు పొందుటకు పై నెంబరు దావాను వాది దాఖలుచేసి, 2వ ప్రతివాదికి పలుమార్లు దావా సమన్లు పంపిన, అమలుకానందున శ్రీ కోర్టువారి ఆదేశముల మేర సబ్-స్టుట్యూట్‌సర్వీస్ దావా నోటిసు అమలుకు ది.25.10.2019న వాయిదా అయియన్నది. వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగాని, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియజేయని యెడల శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించెదరు.

**వాయిదా : 25.10.2019**

**అడివి. వెంకటరమణ,**
**వాది తరపు న్యాయవాది.**

కైకలూరు,
ది.26.09.2019

# నిధుల కొరత కాదు..అనుకున్నది చేయాలనే.!

- ఆర్‌టిసిపై సర్కారు అదే వైఖరి
- సచివాలయం, అసెంబ్లీ భవనాలకు ఆరొందల కోట్లు
- కార్మికుల వేతనాలకు మాత్రం దివాళా మాటలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'మాకు ఇష్టమైన అంశాలకైతే.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు, అప్పులతో సంబంధం లేకుండా ఎన్ని వందల కోట్లయినా వెచ్చిస్తాం.. ఇష్టం కాకపోతే మాత్రం ఒక్క రూపాయి విదల్చం...' గత ఆరున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న టీఆర్ఎస్ సర్కారు వైఖరిదే. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం దీనిని మరోసారి ప్రదర్శించింది. తాజాగా ఆ సంస్థ తాత్కాలిక ఎమ్‌డీ, సీనియర్ ఐఏఎస్ సునీల్ శర్మ.. హైకోర్టుకు సమర్పించిన వివరాల్లో... ఆర్టీసీ కార్మికులకు సెప్టెంబరు నెల వేతనాలివ్వాలంటే రూ.224 కోట్లు కావాలనీ, కానీ సంస్థ వద్ద ఉన్నది రూ.7.49 కోట్లేననీ తెలిపారు. తద్వారా తాము వేతనాలివ్వలేని పరిస్థితుల్లో ఉన్నామంటూ సర్కారు చేతులెత్తేసినట్టయింది. ఈ క్రమంలో అనేక రకాల అంశాలు చర్చకు వస్తున్నాయి.

తెలంగాణ వచ్చినప్పటి నుంచి మనది ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రమంటూ చెప్పుకొచ్చిన ప్రభుత్వ పెద్దలు.. ఆర్టీసీని గట్టెక్కించేందుకు కావాల్సిన నిధులను విడుదల చేయలేదా? అనే ప్రశ్న ఇప్పుడు అందరి మెదళ్లను తొలుస్తున్నది.

వాస్తవానికి రాష్ట్రం సిద్ధించిన తర్వాత.. మన ప్రభుత్వ ఆదాయం కంటే... నిధుల దుబారా, దుర్వినియోగం ఎక్కువయ్యాయంటూ ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు రూ. 2.50 లక్షల కోట్ల అప్పు, వాటి మీద యేడాదికి రూ.13 వేల కోట్ల వడ్డీ.. వెరసి రాష్ట్ర ఖజానా కుదేలైంది. అయినప్పటికీ మన ప్రభుత్వ పెద్దలు.. సువిశాలంగా ఉన్న సచివాలయాన్ని కూల్చి వేసేందుకు, సర్వ హంగులతో ఉన్న అసెంబ్లీని మూసేసి.. కొత్త శాసనసభను నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. వీటిలో నూతన సెక్రటేరియట్ నిర్మాణానికి రూ.500 కోట్లు, కొత్త అసెంబ్లీ భవనానికి రూ.100 కోట్లు ఖర్చవుతాయని ఆర్థికశాఖ అంచనా వేసింది. అప్పులతో రాష్ట్రం అతలాకుతలమవుతున్నది.. వాటి గురించి ఆలోచించని సర్కారు ఈ విధంగా సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి పూనుకోవటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి విదితమే. ఇదే క్రమంలో పొరుగునున్న ఏపీతోపాటు తమిళనాడు, కేరళ, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో పర్యటనల నిమిత్తం ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని సందర్భాల్లో ఆయన కుటుంబ సభ్యులందరూ వాటిలో ప్రయాణించారు. ఈ ప్రత్యేక విమానాలకు ఎంత ఖర్చయిందనే దానిపై అధికారిక లెక్కలు బయటకు రానప్పటికీ.. అది కోట్లల్లోనే ఉంటుందనేది నిర్వివాదాంశం. ఇలాంటి అంశాలకు ఇబ్బడి ముబ్బడిగా డబ్బును ఖర్చు పెడుతున్న ప్రభుత్వం... ఆర్టీసీ కార్మికుల వేతనాల విషయంలో మాత్రం హైకోర్టు సూచనలను సైతం బేఖాతరు చేయటం గమనార్హం. అయితే ఆర్టీసీ స్వతంత్ర కార్పొరేషన్ కదా..? దాని వ్యవహారాలతో ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రికీ సంబంధమేంటనే ప్రశ్నలు కూడా ఇక్కడ ఉత్పన్నం కాకపోవు. దీనికి... 'ఆ సంస్థ స్వతంత్రంగా ఉన్నప్పుడు.. దానికి గత ఆరున్నరేండ్ల నుంచి పూర్తి స్థాయి ఎమ్‌డీని ఎందుకు నియమించలేదు? ఇప్పటికీ ఎందుకు నియమించటం లేదు...?' అని ఆర్టీసీ యూనియన్ నేతలు ఎదురు ప్రశ్నించటం గమనార్హం. అంటే ఉద్దేశపూర్వకంగానే ఆర్టీసీని చెప్పు చేతల్లో ఉంచుకునేందుకోసమే ప్రభుత్వం.. పూర్తిస్థాయి ఎమ్‌డీని నియమించటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తిస్థాయి ఎమ్‌డీ లేనప్పుడు రవాణాశాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ మంత్రి, ముఖ్యమంత్రే బాధ్యులవుతారని ట్రేడ్ యూనియన్ నాయకులు తేల్చి చెబుతున్నారు. మరోవైపు కార్మికుల జీతభత్యాల కోసం నెలకు రూ.150 కోట్లు మాత్రమే ఖర్చవుతాయనీ, ఇందుకు విరుద్ధంగా రూ.224 కోట్లు కావాలంటూ ప్రభుత్వం చెప్పటం విడ్డూరంగా ఉందనీ ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి వ్యాఖ్యానించటం కూడా ఇక్కడ ప్రస్తావనార్హం.



అంటే ఒకవైపు అవసరమైన వాటికి నిధులు ఖర్చు చేయని సర్కారు.. మరోవైపు న్యాయస్థానానికి కూడా తప్పుడు వివరాలు సమర్పించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**IN THE COURT OF THE HONBLE**
**1st ADDITIONAL CHIEF JUDGE:**
**CITY CIVIL COURT:**
**AT: SECUNDERABAD**
**O.S. No. 166 Of 2019**

**Between:**
1. Asha Bhave w/o late M.P.Bhave alias Manohar Padmakar Bhave, aged: 79 yrs. ,
2. Jyotsna Bhave d/o late M.P.Bhave (Manohar Padmakar Bhave, aged: 54 yrs. both r/o. new premises no 12-13-406 street no 1.Tarnaka, Secunderabad 500017
**......................................Plaintiff 1 and 2**
**And**
1. Greater Hyderabad Municipal Cooperation. (GHMC )
2. All Concerned
**...Defendants**

1. **TO,**
All Concerned

Please take notice that the above OS NO 166 OF 2019 SUIT FOR DECLARATION FOR DECLARING PLAINTIFFS AS SUCCESSORS OF LATE M.P.Bhave alias Manohar Padmakar Bhave expired on 10-07-2018 is filed before the above said court and the same is posted to 6-11-2019 for appearance /objection in the above said court at 10.30 A.M If you fail to attend the court on the day the matter will be heard and decided expartee.

**BY ORDER OF THE HONBLE COURT**
**sd/-**
**Counsel for Plaintiffs**
**Anita Shalabh Jain,**
**Advocate,**
**Secunderabad. 9849227555**

## జ్వరంతో ఖమ్మం కోర్టు న్యాయమూర్తి మృతి

### పలువురి సంతాపం



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తీవ్ర జ్వరంతో ఖమ్మం కోర్టు రెండో అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.జయమ్మ(45) సోమవారం మృతిచెందారు. పది రోజులు ఆమె జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందారు. సోమవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి ఆమె తుదిశ్వాస విడిచారు. జయమ్మకు భర్త, కుమారుడు ఉన్నారు. ఆమె స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా అనువాద మండలం అయోధ్యనగర్ గ్రామం. 2013లో ప్రథమ శ్రేణి న్యాయమూర్తిగా ఎంపికై తొలుత విజయవాడలో బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం న్యాయమూర్తుల విభజనలో భాగంగా ఆమె 2019 జనవరి 7న ఖమ్మంలో రెండో శ్రేణి న్యాయమూర్తిగా విధుల్లో చేరారు.

న్యాయమూర్తి జయమ్మ ఆకస్మిక మరణం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బార్ అసోసియేషన్ సంఘాలు సంతాపం ప్రకటించాయి. అఖిల భారత న్యాయవాదుల సంఘం(ఐలూ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బార్ సంఘం సభ్యులు కొల్లి సత్యనారాయణ, న్యాయవాదులు కొలిపాక శ్రీదేవి, ఊటుకూరి విజయలక్ష్మి, వేముల రాజేశ్వరి, చిర్రా సరస్వతి, భద్రాచలం బార్ సంఘం మహిళా ప్రతినిధి ఎంవీ రమణ, పగడాల మంజుల, పలువురు న్యాయవాదులు, బార్ ప్రతినిధులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## మూడుచోట్ల బస్సు ప్రమాదాలు

### ఒకరు మృతి.. 30 మందికి గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వేర్వేరుచోట్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురికావడంతో 30 మందికి గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నుంచి భద్రాచలం వెళ్తున్న ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లక్ష్మీపురం వద్దకు రాగానే మూలమలుపు రావడంతో అదుపు తప్పి బోల్తా పడింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామానికి చెందిన దొడ్డి చిట్టిబాబు(60) అక్కడిక్కడే మృతిచెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108ద్వారా ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా సమయంలో బస్సులో 16 మంది ప్రయాణికులున్నారు. డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

వరంగల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం రాత్రి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో యాదాద్రి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలో ఆగిఉన్న లారీని బస్సు ఢీ కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న 40మందిలో 20 మందికి గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటూ ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ జి.కార్తీక్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్కూటీని వెనకాల నుంచి యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Contact Numbers: Tel: +91 40 3980 4333; +91 40 6659 4333
Fax: +91 40 3980 4320; E-mail: secretarial@lauruslabs.com
Website: www.lauruslabs.com
**Corporate Identity Number: L24239AP2005PLC047518**

**NOTICE**

Notice is hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Thursday, October 31, 2019, inter-alia, to consider and approve the Un-audited Financial Results of the Company for the quarter and Half-year ended September 30, 2019.

By Order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date: October 21, 2019
Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary